తెలుగు జాతీయ దినపత్రిక

వార్త







నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

# గిరిజనుల పక్షపాతి సీఎం కేసీఆర్

**- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి**



**తిరుమలగిరి సాగర్, అక్టోబరు 01, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గిరిజనుల పక్షపాతిగా పని చేస్తున్నారని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలో గిరిజన రిజర్వేషన్లు 6 నుంచి 10 శాతం వరకు పెంచుతూ జీవో జారీ చేసిన సందర్భంగా సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భగవాన్‌నాయక్, స్థానిక సర్పంచ్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీఫ్‌రెడ్డి, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గిరిజన నాయకులు తదితరులు ఉన్నారు.

# జర్నలిస్ట్ వేణు కుటుంబాన్ని ఓదార్చిన ఉత్తమ్

**మేళ్ళచేరువు అక్టోబర్ 01 ప్రభాతవార్త**

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో శనివారం పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్థానిక సీనియర్‌జర్నలిస్ట్ సాముల వేణుగోపాల్‌రెడ్డి కుటుంబాన్ని ఓదార్చి పరామర్శించారు. గత ఐదురోజుల క్రితం జర్నలిస్ట్ వేణుతండ్రి సాముల బ్రహ్మరెడ్డి మృతి చెందిన సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. మృతి చెందిన బ్రహ్మారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. జర్నలిస్ట్ కుటుంబసభ్యులకు అండగా ఉం టానన్నారు. ఈ కార్యక్రమాలలో ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, కాకునూరు భాస్కర్‌రెడ్డి, శెట్టి రామచందర్‌రావు, సోమిరెడ్డి వెంకటరెడ్డి, కాకునూరు వెంకటరెడ్డి, చినపంగు సహదేవ్, బుచ్చయ్య, బండ్ల భిక్షమయ య్య, ముడెం శ్రీనివాసరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

**నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

**కట్టంగూర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శనివారం మండలంలోని పరడలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన దుర్గాదేవి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే చిరుమర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. సమాజంలో యువత భక్తిభావాన్ని పెంపొందించుకోవాలన్నారు. ముక్కోటి దేవతల ఆశీస్సులుండడంతో నేడు సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, మండల ఎంపిటిసిల ఫోరం గౌరవాధ్యక్షులు ఎడ్ల పురుషోత్తంరెడ్డి, పరడ సర్పంచి పుట్ట సృజనవెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి మంగదుడ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

**చౌటుప్పల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బంగారిగడ్డ క్రికెట్ టీమ్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్స్ కూసుకుంట్ల యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీలు యువతలో స్నేహభావాన్ని పెంపొందించేందుకు దోహదపడుతాయన్నారు. ప్రతి ఒక్కరు క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, కొరగోని లింగస్వామి, సుల్తాన్ రాజు, బొడిగె అరుణ బాలక్రిష్ణ, తాడూరి శిరీష పరమేష్, స్వామి, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఊడుగు వెంకటేశం, శాదీఖానా చైర్మన్ ఎండి.ఖలీల్, అతహర్‌పాషా, ఎండి.రహీం, ఇబ్రహీం, జహాంగీర్, శరీఫ్, శఫాయత్, నఫీస్, ఆలమ్, ఇబ్రహీం, రఫీక్, అబ్బాస్, జమీర్, శఫి, రియాజ్, సాయి, ఎజాజ్, జాఫర్ తదితరులున్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కుల అందజేత

**చిట్యాల, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 49 మంది లబ్దిదారులకు శరనివారం కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి కోసం దేశంలో ఏ రాష్ట్రం కూడా అందించని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొలను సునీత, జడ్పీటీసి సుంకరి ధనమ్మ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం కృసిః ఎమ్మెల్యే

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 1ః**



గిరిజన సంక్షేమ సంఘం కోసం కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని కేసీఆర్‌ను గిరిజనులు ఎప్పటికి మరువరని నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. రాష్ట్రంలో ఎస్టీ రిజర్వేషన్ 10 శాతం పెంచుతూ జీవో విడుదల చేసినందుకు నియోజకవర్గ ఎస్టీ ప్రజల తరుపున కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. గత పాలకులు గిరిజనులను ఓటు బ్యాంకు రాజకీయాలకే వాడుకున్నారు తప్ప వారి సంక్షేమం గరించి పట్టించుకున్న పాపాన పోలేదని , రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన తండాలను గ్రామ పంచాయతీలు చేయడం, జనాభా దామాషా పద్ధతిలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం అభినందనీయమన్నారు. దీనివల్ల గిరిజనులకు విద్య, ఉద్యోగ రంగాల్లో మేలు జరుగుతుందన్నారు.

# కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధనాలను ఎండగట్టాలిః ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 1ః**



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం హాలియా వ్యవసాయ మార్కెట్‌యార్డులో నిర్వహించిన నియోజకవర్గ వర్క్‌షాప్‌కు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ వామపక్షాల అనేక పోరాటాల ఫలితంగ సాధించుకున్న అటవీకుల చట్టం, ఉపాధి హామీ, భూ సంస్కరణలు, కనీస వేతనం, అసైన్‌మెంట్ చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని పాలకులు ఈచట్టాలను బలహీనపరచడం కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయింపులు తగ్గిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు . రైఉలు విత్తనం నాటి మొదటి నుంచి పంట అమ్ముకునే వరకు అన్ని రకాలుగా దోపిడి గురవుతున్నారని స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేసిరైతులను అదుకోవాలని డిమాండ్ చేశారు. నల్లగొండలో జరిగే రైతు సంం రాష్ట్ర రెండో మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కూన్‌రెడ్డి నాగిరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు అవుతా సైదులు, కొండేటి శ్రీను, కత్తి లింగారెడ్డి, కొర్ర శంకర్‌నాయక్, కందుకూరి కోటేష్, కోమండ్ల గురవయ్య, నల్ల సోమయ్య, పొదిల వెంకన్న, దొరిపల్లి మల్లయ్య, కోలా వెంకటేశ్వర్లు, ఏసోబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## -బాల హక్కుల పరిరక్షణలో గ్రామ కమిటీలు కీలక పాత్ర

## -విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి

**నల్లగొండ టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**



బాల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జి.జగదీష్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో లక్ష్మిగార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ బాలల హక్కుల రక్షణ - చట్టాలపై గ్రామ, మండల, జిల్లాస్థాయి బాలల పరిరక్షణ కమిటీల చైర్‌పర్సన్‌లకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంను జ్యోతి ప్రజల్వన చేసి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి, ఎస్‌పి రెమా రాజేశ్వరీ, బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు పి.అంజన్‌రావు, బృందాదర్‌రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో రాష్ట్రం దేశంలోనే రోల్ మోడల్‌గా ఉందని, ప్రజల రక్షణలో పోలీసింగ్‌లో కూడా రాష్ట్రం నంబర్‌వన్‌గా ఉందని, బాలల హక్కుల పరిరక్షణలో కూడా మన రాష్ట్రం రోల్ మోడల్‌గా ఉండేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాల నిర్మూలన, దత్తత, బాలలపై నేరాలు అరికట్టడమే ధ్యేయంగా బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు పనిచేస్తాయని తెలిపారు. విద్య మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించడం కమిటీ బాధ్యత అని అన్నారు. జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి బాలల న్యాయ సంరక్షణ చట్టం ప్రకారం గ్రామ, మండల, జిల్లా స్థాయిలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జగన్నాథరావు, జడ్పీసిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, స్త్రీ, శిశు, వయోవృద్ధుల, దివ్యాంగులశాఖ అధికారిణి సుభద్ర, జిల్లా బాలల సంరక్షణ అధికారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసమే బతుకమ్మ చీరల పంపిణి

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి**



**మోటకొండూర్, అక్టోబర్ 01 ప్రభాతవార్త :** తెలంగాణలో ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసమే రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణి చేస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితామహేదర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వర్టూరు గ్రామంలో వైఎస్‌ఆర్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను కరోనా కష్టకాలంలో కూడా యదావిధిగా కొనసాగిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 65 లక్షల రైతు కుటుంబాలకు సేవచేసే బాగ్యం కేసిఆర్‌కే దక్కిందన్నారు. నూతన మండలానికి నూతనంగా వ్యవసాయ మార్కెట్‌ను మంజూరు చేయాలని ఎమ్మెల్యే సునిత మంత్రిని కోరారు. వెంటనే మంత్రి నిరంజన్‌రెడ్డి స్పందించి నూతన వ్యవసాయ మార్కెట్ మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ కారోబార్‌లు వేతనాల పెంపుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పైళ్ల ఇంధిరా, జెడ్పిటిసి పల్ల వెంకట్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటి చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ బైరపాక నాగరాజు, సర్పంచ్ సూదగాని సత్తమ్మ, ఎంపిడిఓ వీరస్వామి, తహశీల్దార్ జ్యోతి, ఆర్ఐ సునీల్‌కుమార్, ఎంపిటిసి పన్నాల అంజిరెడ్డి, జ్యోతిలక్ష్మి, మండల వ్యవసాయ అధికారిణి సుబ్బూరి సుజాత, బురాన్, భూమండ్ల అయిలయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, సర్పంచ్‌లు మంత్రి రాజు, స్వప్న స్కైలాబ్‌రెడ్డి, చామకూర అమరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరలతో చేనేత కుటుంబాలకు ఉపాధి

**జడ్పీటిసి తరాల బలరామ్**

**కట్టంగూర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



తెలంగాణవ్యాప్తంగా టిఆర్ఎస్ అధినేత,సిఎం కెసిఆర్ పంపిణీ చేస్తున్న బతుకమ్మ చీరలతో తెలంగాణలో లక్షలాది నేతన్నల కుటుంబాలకు ఉపాధి లభించిందని జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. శనివారం ఆయన మండలంలోని కలిమెర, మునుకుంట్లలో జరిగిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బలరామ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ చీరలను అందజేస్తుంటే కొంతమంది కావాలనే సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. శాంతి సామరస్యానికి,పరమత సహనానికి మహిళలు అందరూ కలిసి జరుపుకునే బతుకమ్మ పండుగ ద్వారా తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటే విధంగా ఉండాలనే ఉద్దేశ్యతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడపడుచులకు చీరల పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారని జడ్పీటిసి గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల గౌరవాధ్యక్షులు ఎడ్ల పురుషోత్తంరెడ్డి, కలిమెర సర్పంచి పిన్నపురెడ్డి నర్సిరెడ్డి, ఉపసర్పంచులు నాగోజు వెంకటాచారి, మండల రేణుకా వెంకన్న, కలిమెర పంచాయతీ కార్యదర్శి కర్నాటి సుష్మ, నాయకులు సత్యనారాయణ, లింగస్వామి, వీరేష్, మధు, మహేష్, కృష్ణ, నరేందర్, శ్రీను పాల్గొన్నారు.

# యాదాద్రి పవర్‌ప్లాంట్‌ను పరిశీలించిన కేంద్ర, రాష్ట్ర విద్యుత్ సంస్థల అధినేతలు



**దామరచర్ల అక్టోబర్ 01 ప్రభాతవార్త**

దామరచర్ల మండలంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 4వేల మెగావాట్ల యాదాద్రి సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌ను శనివారం కేంద్ర రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పోరేషన్ సిఎండి వివేక్‌కుమార్ దేవాంగ్, పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ సిఎండి రవీందర్‌సింగ్, తెలంగాణ జెన్‌కో సిఎండి వేములపల్లి ప్రభాకర్‌రావులు సందర్శించారు. రాష్ట్రాన్ని వెలుగులతో నింపి మిగులు విద్యుత్ సాధించేందుకు తెలంగాణ ప్రభుత్వం దామరచర్ల మండలంలోని వీర్లపాలెం వద్ద నిర్మాణం చేపట్టిన యాదాద్రి పవర్‌ప్లాంట్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. దాదాపు రూ.30వేల కోట్లతో చేపట్టిన ఈ పనులు దాదాపు సగానికిపైగా పూర్తి కావచ్చాయి. ఈ నిర్మాణం కోసం కేంద్ర పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ నుండి నిధుల కేటాయింపు జరిగింది. నిర్మాణ పని తీరును పరిశీలించేందుకు కేంద్ర విద్యుత్ సంస్థల అధికారులు ప్లాంట్‌కు చేరుకొని నిర్మాణ పనితీరులను పూర్తిగా పరిశీలించారు. అనుకున్న సమయా నికే ప్లాంట్ నిర్మాణం, ఉత్పత్తి సాధించేందుకు బిహెచ్‌ఈఎల్, జెన్‌కో అధికారులు చేస్తున్న విధుల పట్ల సంతృప్తి ని వ్యక్తం చేశారు. సకాలంలో పనులు పూర్తయితే మరో రెండు ఏళ్లలో ఉత్పత్తి ప్రారంభం అవుతుందన్న ఆశాభా వం వ్యక్తం చేశారు. వారి రాక సందర్భంగా మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. వారి వెంట ఎస్ఈ సమ్మయ్య, రామకృష్ణారెడ్డి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపన అగరు భత్తి మార్కెట్‌లోకి విడుదల

**భువనగిరి, అక్టోబర్ 01 ప్రభాతవార్త :**



వ్యాపన రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆద్వర్యంలో తయారు చేయబడిన అగరుబత్తిలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ దీపక్‌తివారి చేతుల మీదుగా మార్కెట్‌లోకి విడుదల చేశారు. వ్యాపన ఎఫ్‌పిసి చెందిన మహిళా రైతులు యాదాద్రి దేవస్థానంలో శ్రీలక్ష్మినర్సింహస్వామి వారికి అలంకరించిన అవిత్రమైన పువ్వుల నుండి అగరు బత్తుల తయారీకి శ్రీకారం చుట్టారు. ఇట్టి అగరు బత్తులు వ్యాపన పేరు మీదుగా మార్కెట్‌లోకి విడుదల అయ్యాయి. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి మందడి ఉపెందర్‌రెడ్డి, డిహెచ్‌ఎస్‌ఓ అన్నపూర్ణ, వ్యాపన డైరెక్టర్లు చీర శ్రీనివాస్, గట్టికొప్పుల మచేందర్, దూసరి రాఘవేంద్ర, పల్లా జితెందర్ రెడ్డి, వడ్డెపల్లి సుదీర్, రాజశేఖర్, మధు, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పశు పోషణ అంటే చాలా ఇష్టం : మంత్రి

**భువనగిరి, అక్టోబర్ 01 ప్రభాతవార్త :**



పశు పోషణ అంటే చాలా ఇష్టమని, ఎక్కడ గోశాలను ఏర్పాటు చేసినా, గోశాలకు ఎవరు పిలిచినా అక్కడికి అభిమానంతో వెళ్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లిలో రామనేశ్వరం ఆశ్రమాన్ని ఆయన శనివారం సందర్శించారు. గోవులకు పూజ చేసి, సహస్ర గోదామంను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవులకు మేత, పళ్ళు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆదునిక సాంకేతిక పద్దతుల్లో వ్యవసాయాన్ని చేస్తూ సంప్రదాయ పద్దతులైన సేంద్రియ వ్యవసాయం చేయాలని అన్నారు. 1970 తర్వాత సస్య విప్లవంలో బాగంగా రసాయన ఎరువులు వాడకం మొదలైందని అన్నారు. వ్యవసాయంలో పశుపోషణ కీలకమన్నారు. అనంతరం వారిని రమనానంద మహర్షి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి, జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, జెడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జక్క కవిత రాఘవేందర్‌రెడ్డి, పహిల్వాన్‌పురం సర్పంచ్ వెంకటరెడ్డి, మాజి సింగిల్‌విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, తిమ్మాపురం ఎంపిటిసి ఉడుత శారద ఆంజనేయులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు గాంధీ జయంతి వేడుకలు

**కట్టంగూర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 10గంటలకు కార్యక్రమం నిర్వహించబడుతుందని ఎంపిడిఓ పోరెండ్ల సునీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# కిట్స్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**కోదాడ రూరల్, అక్టోబర్ 01 ప్రభాతవార్త**
స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థినిలు స్వయంగా బతుకమ్మలను పేర్చి కన్నుల పండుగగా ఎంతో భక్తిశ్రద్ధలతో విద్యార్థినిలు వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల యాజమాన్యం తరపున చైర్మన్ నీలా సత్యనారాయణ మాతృమూర్తి నీలా పాండురమ్మ పాల్గొన్నారు. కళాశాల అకడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు



మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి నిలువుటద్దం బతుకమ్మ ఉత్సవాలను విద్యార్థినిలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్. నాగార్జునరావు మాట్లాడుతూ విద్యార్థినిలు స్వయంగా బతుకమ్మలు పేర్చడం, బతుకమ్మ సంప్రదాయాలను, నేటి విద్యార్థినిలు తెలుసుకోవడం, ఆచరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎవో కృష్ణారావు, మహిళా అధ్యాపకులు స్రవంతి, జ్యోతి, మౌనిక, చైతన్య, నైనిత, పోతుగంటి పద్మావతి, చిలుకూరి శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారుల అసోసియేషన్ నూతన కమిటి ఎన్నిక



**హుజూర్‌నగర్ అక్టోబర్ 01 ప్రభాతవార్త**
రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంఘ సభ్యులలో నెలకొంటున్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంఘం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామిగౌడ్ అన్నారు. శనివారం స్థానిక వర్తక సంఘం కార్యాలయంలో ది హుజూర్‌నగర్ రియల్ ఎస్టేట్ వ్యాపారుల అసోసియేషన్ సమావేశం జరిగింది. ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఎకరంలోపు ఉన్న వ్యవసాయేతర భూములను కన్వేన్షన్ కింద ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేయాలని, పేద, మధ్య తరగతి ప్రజలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని భూ ముల విలువలను పాత పద్ధతిలోనే ఎల్ఆర్ఎస్‌ను కట్టించుకోవాలని కోరారు. అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. అనంతరం పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొడ్డు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి వట్టికూటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తండు వీరయ్య, బ్రహ్మాచారి, మహ్మద్ జానీపాషా, లింగరాజు, గోపి, గురుమూర్తి, ఒరుగంటి పుల్లయ్య, కార్యదర్శులుగా యల్లావుల వీరయ్య, శీలం సైదులు, కనకయ్య, కర్నాటి నాగేందర్‌రెడ్డి, కేశగాని నాగేశ్వరరావు, బండి నాగేశ్వరరావు, కమిటి సభ్యులను నూతనంగా ఎన్నుకొని వినతిపత్రాలు అందించారు.

## అర్హత లేనివారు వైద్యం చేస్తే కఠిన చర్యలు

**– తనిఖీ బృందాల ప్రత్యేక అధికారి డా.కళ్యాణచక్రవర్తి**



**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 01 ప్రభాతవార్త**
సరైన ధృవ పత్రాలు లేకుండా ఆస్ప త్రులు నిర్వహించడం చట్ట విరుద్ధమని, అర్హత లేనివారు వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తనిఖీ బృందాల ప్రత్యేక వైద్యాధికారి డా.కళ్యాణ చక్రవర్తి హెచ్చరించారు. శనివారం నేరే డుచర్లలో పలు ఆస్పత్రులపై అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులను తనిఖీ చేశారు. అర్హతలు లేని వా రు ఆస్పత్రులు ఏర్పాటు చేయవద్దని సూచించారు. ఆర్ఎంపిలు నడుపుతున్న వెంకటశివ ఫస్ట్ ఎయిడ్ సెంటర్, కోటయ్య ఫస్ట్‌ఎయిడ్ సెంటర్లను సీజ్ చేశారు. అర్హత కలిగిన టెక్నీషియన్లు లేకుండా నిర్వహిస్తున్న వెంకటేశ్వర ల్యా బ్‌ను, పూర్తిస్థాయి సౌకర్యాలు లేని స్నేహ లా ్యబ్‌ను సీజ్ చేశారు. వెంకటేశ్వర ఆస్పత్రి, సాయి శ్రీనివాస ఆస్పత్రు లను తనిఖీ చేసి నోటీసులు అందించారు. వెంకటేశ్వర ఆస్పత్రిలో ఒక స్టాఫ్ నర్సు లేకపోవడం వలన నోటీసులు అందజేసి రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని, లేని పక్షంలో సీజ్ చేస్తామని హెచ్చరించారు. తనిఖీ బృందాలు రా వడంతో పలు ఆస్ప త్రులకు తాళాలు వేసుకోవడం, అందుబాటులో లేకపోవడం గమనించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి నాగయ్య, ప్రత్యే క అధికారులు భూతరాజు సైదులు, యాతాకుల మదు బాబు, అంజయ్య, జగదీష్, ఆరోగ్య సిబ్బంది జిఎం. నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలి

**– రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు**

**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 01 ప్రభాతవార్త** వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా గుర్తించి పెట్టుబడులపై సబ్సిడి ఇచ్చి సంక్షోభం నుండి రక్షించాలని తెలంగాణరైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు అన్నారు. శనివారం నేరేడుచర్లలో నిర్వహించిన రైతు సంఘం మహా సభలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి హామీ మేరకు రైతులందరికీ ఏక కాలంలో రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరలు పెరగడం వలన వ్యవసాయ పెట్టుబడులు పెరిగాయని వెంటనే ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన రైతు వ్య తిరేక నల్ల చట్టాలను రద్దు చేసిందని గుర్తు చేశారు. ఈ మహాసభకు పారేపల్లి శేఖర్‌రావు అధ్యక్షత వహించగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దుగ్గి బ్రహ్మం, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యుడు కొదమగుండ్ల నగేష్, సిఐటియు నాయకులు కందగట్ల ప్రకాశ్, మొగిలిచర్ల రుద్ర మ్మ, కార్మిక సంఘం జిల్లా నాయకులు సిరికొండ శ్రీను, రాపోలు శ్రీనివాస్, నీలా రామ్మూర్తి, కుంకు తిరుపత య్య, చలసాని అప్పారావు, వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్మికుడు లేబర్ కార్డ్ పొందాలి



**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 01 ప్రభాతవార్త**
ప్రతి కార్మికుడు లేబర్ కార్డు పొందాలని టిఆర్ఎస్‌కెవి నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ కోరారు. శని వారం నేరేడుచర్లలో టిఆర్ఎస్‌కెవి మండల అధ్యక్షుడు కనకరాజుల రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశ ంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు బీమా చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూ నియన్ అధ్యక్షుడు వారాల సైదులు, కార్మిక విభాగం నాయకులు కుందేటి రమేష్, నన్నెపంగ మధు, నన్నెపంగ గోపి, కె.వెంకన్న, కత్తి వెంకటేశ్వర్లు, రాపోలు శేఖర్, జ్యోతిబాబు, నాగరాజు, శంకర్, పి.వెంకన్న, ఎన్.శ్రీను,గోపి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 01 ప్రభాతవార్త** దేవీ నవరాత్రులలో భాగంగా 6వ రోజైన శనివారం స్థానిక విజయదుర్గ ఆలయం, అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో అమ్మవారు మహాలక్ష్మీదేవిగా దర్శనమిచ్చింది. ఆలయ అర్చకులు మోదుగు శ్రీనివాసాచార్యులు, ఉగ్రదండి శివప్రసాదశర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. రూపాయి నోట్లతో అమ్మవారిని మహాలక్ష్మిగా అలంకరించగా మహిళలు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆయా ఆలయ కమిటీలు పర్యవేక్షించారు.

## దుర్గామాత ఆలయంలో అన్నదానం



**తిరుమలగిరి అక్టోబర్ 01 ప్రభాతవార్త**
దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలకేంద్రంలోని పాత గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాత సంకెపల్లి ప్రభాకర్‌రెడ్డి రమ కుటుంబసభ్యులు ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో మున్సిపాల్టీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, నరోత్తమరెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, భాస్కర్, నాని, సందీప్‌మెహత , మధు, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ప్రచారంలో మాడ్గులపల్లి నాయకులు



**మాడ్గులపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**
మునుగోడు నియోజకవర్గంలో జరిగే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడం ఖాయమని మాడ్గులపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కండిమల్ల నరేందర్‌రెడ్డి అన్నారు. మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా మునుగోడు మండల ఇన్‌చార్జిగా నియమితులైన నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆదేశానుసారం శనివారం మునుగోడు మండలం పులిపలుపుల గ్రామ పంచాయతీలో మాడ్గులపల్లి మండల టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కందిమల్ల నరేందర్‌రెడ్డి, ఎంపిటిసి కుమారుడు వెన్న శ్రావణ్‌కుమార్‌రెడ్డిలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమం త్రి కెసిఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మారయ్య, నాయకులు శంకర్, కొండల్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## రావులపెంట గ్రామంలో ఘనంగా నవరాత్రి పూజలు

**వేములపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**



కనకదుర్గ నవరాత్రి ఉత్సవాలను మండలంలోని రావులపెంట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆరవరోజు అమ్మవారిని మహాలక్ష్మి అవతారంలో అలకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి రూపంలో ఉన్న దుర్గమాత విగ్రహమండపం వద్ద గ్రామంలోని చిన్నారులందరికి పలకలను పంపిణీ చేసిన గ్రామపంచాయతీ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకటరెడ్డిస్వరూప దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి పద్మనాభశర్మ, కనకదుర్గ మాలధారణ భక్తులు కోట నవీన్, కోట చంద్రశేఖర్, శీలం అనిల్, శీలం సతీష్, శీలం జగన్, శీలం గోవర్ధన్, పోలేబోయిన చంద్రకళ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం



**అనంతగిరి, అక్టోబర్ 01 ప్రభాతవార్త**
అన్నదానం మహాదానమని సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో దేవీ నవరాత్రుల సందర్భంగా గ్రామంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తలూరు వెంకటేశ్వర్లు, రామినేని శ్రీను, సత్యనారాయణ, గురవయ్య, సీతారామయ్యచారి, కమిటీ సభ్యులు గుండు సందీప్, బత్తుల గణేష్, వర్మ, లింగారావు, సుందరి నవీన్ సాయి, నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

**పాలకవీడు, అక్టోబర్ 01 ప్రభాతవార్త**
ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ తగాదాలతో మనస్తాపానికి గురై మహిళ ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని రావిపహాడ్‌లో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పంతడి లక్ష్మి(26) బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారు నగల విషయంలో భర్త శ్రీరాములుతో గొడవ పడి భర్త చేపల వేటకు వెళ్లిన అనంతరం మనస్తాపానికి గురై ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి వెంకటరత్నం ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.

## అలుగు పోస్తున్న డిండి ప్రాజెక్టు



**భారీగా పెరిగిన సందర్శకుల తాకిడి**
**డిండి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**
డిండి ప్రాజెక్టులోకి డిండి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చిచేరడంతో ప్రాజెక్టుల అలుగుపోస్తుంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గత రెండు,మూడు రోజులుగా వరుసగా కురుస్తున్న భారీవర్షాలకు దుందుబీ వాగు ద్వారా వచ్చే వరద భారీగా పెరిగింది. శనివారం డిండి ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 12970 క్యూసెక్కులు కాగా ఔట్ ఫ్లో 12970 క్యూసెక్కులని డిండి ఇరిగేషన్ ప్రాజెక్టు ఎఈ ఫయాజ్ తెలిపారు. డిండి ప్రాజెక్టులోకి భారీగా నీరు వచ్చి చేరి అలుగుపోస్తుండటంతో ఈ ప్రాంతానికి చూసేందుకు పెద్దఎత్తున జనం, సందర్శకులు వస్తున్నారు.దీంతో ఈ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిటలాడుతోంది. ఔట్ ఫ్లో 12970 క్యూసెక్కుల నీరు దిగువనకు వెళ్తున్నందున దుందుబీవాగు వెంబడివున్న గ్రామాలైన గోనకల్, బొగ్గులదోన, గోనబోయినపల్లి, ప్రతాప్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాలోని లత్తీపూర్, గువ్వలోనిపల్లి, పెనిమిల్ల, సిద్దాపూర్ తదితర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందిగా ఆయన సూచించారు. ఆయా గ్రామాల ప్రజలు వాగు పరిసర ప్రాంతాల నుంచి దూరంగా ఉండాలని,దీనిపై ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు గ్రామాల్లో దండోరాను వేయించాలని ఎఇ ఫయాజ్ సూచించారు.

## యాదవ సంఘం కమిటీ ఏకగ్రీవం



**డిండి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**
మండలకేంద్రంలోని దయానంద లింగమయ్యస్వామి యాదవ సంఘం డిండి గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బయ్యా మల్లయ్య, ఉపాధ్యక్షులుగా కుందేళ్ల అంజమ్మ, నోముల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా వసంత్ శేఖర్, సహాయ కార్యదర్శులుగా జబ్బు విజయ్‌కుమార్, బూరం లింగమయ్య, కార్యవర్గసభ్యులుగా జబ్బు శ్రీశైలం, నోముల సాయికుమార్, ఈరటి రమేష్, వావిళ్ల బాలరాజు, రాసమల్ల లింగమయ్య, గొడుగు తిరుపతయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ నాయకులు మాట్లాడుతూ యాదవ సంఘం అభివృద్ధికి, యాదవుల ఐకమత్యానికి రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో బద్దుల వెంకట్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువును తలపిస్తున్న కళాశాల మైదానం



**భువనగిరి టౌన్, అక్టోబర్ 01 ప్రభాతవార్త :**
భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వర్షపు నీరు నిలిచి చెరువును తలపిస్తుందని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, మాజి మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిలిచిన నీటిలో చేప పిల్లలను వదిలి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందలాది మంది మేటి క్రీడాకారులను అందించిన జూనియర్ కళాశాల మైదానం ఇటీవల కురుస్తున్న వర్షానికి నీరు నిలిచి క్రీడాకారులకు ఇబ్బందిగా మారిందని అన్నారు. రాష్ట్ర ఏర్పాడి 8 ఏళ్లు గడుస్తున్నా భువనగిరి పట్టణ అభివృద్ధి మాత్రం ముందుకు సాగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గుంతలు పూడ్చటంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఇదిలా ఉంటే పై కాలనీ నుంచి వచ్చే వర్షపు నీరంతా మైదానాన్ని ఆనుకుని ఉన్న డ్రైనేజి గుండా దిగువకు వెళ్లాల్సి ఉండగా ప్రధాన డ్రైనేజిలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి వర్షపు నీరు సాఫీగా వెళ్లే అవకాశం లేకపోవడంతో మురుగు నీరు మైదానంలో నిలచిపోవడంతో తీవ్ర అసౌకర్యంగా మారిందని అన్నారు. వెంటనే మైదానానికి పూర్వవైభవం తీసుకురావడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.

## సిద్దం రిసోర్స్ కంపెనీపై విచారణ



**భువనగిరి, అక్టోబర్ 01 ప్రభాతవార్త :**
భువనగిరి మండలంలోని తుక్కాపురం గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న సిద్దం రిజల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీపై పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి ఆధ్వర్యంలో శనివారం విచారణ జరిపారు. సిద్దం రిసోర్స్ కంపెనీ నిర్మాణం ఆపివేయాలని, అనుమతులు రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశాల మేరకే విచారణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. స్థానిక ఎంపిటిసి రాసాల మల్లేశ్ యాదవ్, గ్రామస్తులందరూ కలిసి కంపెనీ నిర్మాణాన్ని ఆపివేయాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లో కంపెనీకి అనుమతి ఇవ్వవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిటిసి నల్లమాస శారధ సత్యనారాయణగౌడ్, మాజి సర్పంచ్ పుట్ట అరుణ వీరేష్ యాదవ్, నోముల మహేందర్ రెడ్డి, రాసాల మల్లయ్య , రత్నపురం శ్రీనివాస్, కంటెం యాదేశ్, రాసాల వెంకటేష్, రత్నపురం సురేందర్, రాసాల గణేష్, రత్నపురం జనార్దన్, ముంత శివ శంకర్, శ్రీకాంత్, మహేష్, రమేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య కళాశాలలో బతుకమ్మ వేడుకలు



**భువనగిరి టౌన్, అక్టోబర్ 01 ప్రభాతవార్త :**
భువనగిరి పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీచైతన్య జూనియర్ కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్, డాక్టర్ లింగా కిరణ్‌కుమార్, పోత్నక్ ప్రమోద్‌కుమార్, కౌన్సిలర్స్ వెంకటేష్, కృష్ణ యాదవ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు రంగురంగుల దుస్తువులను ధరించి బతుకమ్మ ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పోతరాజు కృష్ణ, వెంపల్లి కొండల్‌రెడ్డి, కొరటికంటే శ్రీధర్ గౌడ్, ఆకస్వామి, మల్లేష్, అద్యాపకులు చంద్రశేఖర్, సంతోష్, పరుశరాం, శ్రీలత, శ్రావణి, ప్రియాంక, సోమరాజులు, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## వాత్సల్యా కళాశాలలో బతుకమ్మ వేడుకలు



**భువనగిరి, అక్టోబర్ 01 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ఉన్న వాత్సలా ్య కళాశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ధసరా సందర్భంగా కళాశాలలో ఆయుద పూజ కార్యక్రమాన్ని చైర్మన్ దరిపల్లి నవీన్‌కుమార్, వైస్ చైర్మన్ దరిపల్లి నాగలక్ష్మి, ఆర్గనైజేషన్ సెక్రెటరీ అంబిక, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని నిర్వహించారు. అనంతరం కళాశాల విద్యార్థీనీలు సంప్రదాయ బద్ధంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎన్.కులశేఖరన్, సురేష్, జిలకర వెంకట సురేష్, ఉపాధ్యాలు గోగూరి వెంకటేష్, వెంకటేశ్వరరెడ్డి, అర్జున్, లావణ్య, దేవేందర్, నాగమల్లేష్, శివప్రసాద్, రేఖ, నరేందర్‌రెడ్డి, శ్రీధర్, కరుణాకర్, వెంకటేష్, హెచ్ఒడి రవి, రంగా జ్యోతి, రోజారమణి, అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

## గంజి శ్రీనివాస్‌కు పితృవియోగం



**వేములపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**
వేములపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గంజి శ్రీనివాస్ తండ్రి విశ్రాంత ఉద్యోగి గంజి ఎల్లయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. శనివారం మృతుని పార్థివ దేహానికి వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధని శశిధర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్యలు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సైదులు, గంజి శ్రీనివాస్, నూకపంగ సోమయ్య, ఏలే నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు



**వేములపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**
వేములపల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రకృతిలో లభించే రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి కార్యాలయంలో బతుకమ్మ ఆటపాటలతో అలరించారు. అనంతరం ఎంపిటిసిల ఫోరం ఆధ్వర్యంలో ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పుట్టల సునీత, వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధని, ఎంపిటిసి చల్లబట్ల చైతన్యం, ఎంపిఓ సంగీత, సీనియర్ అసిస్టెంట్ అరుణ, జూనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మి, టైపిస్టు సుజాత, కార్తీక, అనిత, నిర్మల, సుష్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ చైర్మన్‌కు మాతృ వియోగం

**వేములపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** వేములపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్ మాతృమూర్తి జెర్రిపోతుల ఎల్లమ్మ శనివారం త్రిపురారం మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. మృతురాలికి జెర్రిపోతుల రాములుగౌడ్ ముగ్గురు కుమారులున్నారు. ఎల్లమ్మ అకాల మరణం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు సంతాపం వ్యక్తం చేశారు.

## మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గాదేవి



**నడిగూడెం, అక్టోబర్ 01 ప్రభాతవార్త**
మండలంలో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శనివారం మహాలక్ష్మి అవతారంలో దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. నడిగూడెం, రామాపురం, రత్నవరం, తెల్లబెల్లి, సిరిపురం, వల్లాపురం తదితర గ్రామాల్లో వేడుకలు కొనసాగుతున్నాయి. అభిషేకాలు, హోమాలు భక్తిశ్రద్ధలతో చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. అర్చకులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. కరివిరాల, చెన్నకేశవాపురం గ్రామాల్లో శరన్నవరాత్రి వేడుకల్లో కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అన్నదానంలో పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు శంఖుస్థాపన



**నడిగూడెం, అక్టోబర్ 01 ప్రభాతవార్త**
తెలంగాణ మొట్టమొదటి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు గాను మండలంలోని రత్నవరం గ్రామంలో శనివారం శంఖుస్థాపన చేశారు. విగ్రహ దాత జిఎన్‌సి విక్టరీ ఫౌండేషన్ చైర్మన్ గుండు వెంకట్‌గౌడ్ శంఖుస్థాపన చేసిన అనంతరం మాట్లాడారు. మొఘల్ చక్రవర్తులను, నిజాం నవాబులను ఓడించి పలు కోటలపై జెండాలను ఎగురవేసి బహుజనులందరినీ ఏకం చేసిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు గ్రామంలో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, గుండు సీతారాములు, చిన్నవీరయ్య, సోమ వీరయ్య, కోటిలింగం, వీరబాబు, కాసాని శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, విజయవర్ధన్‌రెడ్డి, శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, గురవయ్య, విఎల్ఎన్ గౌడ్, వీరగోవిందు, ఉపసర్పంచ్ ఉపేందర్, విక్టరీ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



**నడిగూడెం, అక్టోబర్ 01 ప్రభాతవార్త**
గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ చేయడం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి మండల ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో ఎఖ్లాస్‌ఖాన్‌పేట తండాలో శనివారం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు లావుడ్యా ప్రతాప్‌నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీ నిలుపుకున్నారన్నారు. 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు భూక్యా వెంకన్న, రాముమాయక్, పవన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## తాడ్వాయి గురప్ప వాగులో వ్యక్తి గల్లంతు



**మునగాల, అక్టోబర్ 01 ప్రభాతవార్త**
జిల్లాలో గత మూడు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని తాడ్వాయి గురప్ప వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. శనివారం వాగు ఉధృతిని అంచనా వేయకుండా వాగు దాటే ప్రయత్నం చేసిన గ్రామానికి చెందిన షేక్ సైదులు వరద ప్రవాహానికి కొట్టుకుపోయారు. సైదులును కాపాడేందుకు స్థానికులు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. సైదులు ఒక పెట్రోల్ బంక్‌లో పనిచేస్తాడని స్థానికులు తెలిపారు. గల్లంతైన వ్యక్తి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. కాగా వాగులో గల్లంతు అయిన సైదులు కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇట్టి గాలింపు చర్యలను కోదాడ ఆర్డీవో కిషోర్‌కుమార్, మునగాల సిఐ ఆంజనేయులు, ఎంపిడివో వెంకటేశ్వర్లు సమీక్షించారు.

## మూడు ఆర్ఎంపి కేంద్రాలు సీజ్

**మునగాల, అక్టోబర్ 01 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్స్, ల్యాబ్‌లపై జిల్లా వైద్యాధికారుల బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అందులో భాగంగా శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక బృందం మండల కేంద్రంలోని ప్రథమ చికిత్సా కేంద్రాలు, ల్యాబ్‌లు, మెడికల్ షాపులలో తనిఖీలు నిర్వహించారు. అనుమతి లేకుండా నిర్వహిస్తున్న మూడు ఆర్ఎంపి ప్రథమ చికిత్స వైద్యశాలలను సీజ్ చేశారు. కాగా తనిఖీల సమాచారం ముందస్తుగా తెలుసుకున్న కొందరు నిర్వాహకులు, ఆర్ఎంపిలు నేమ్ బోర్డులు తొలగించి కేంద్రాలకు తాళాలు వేసుకుని పరారయ్యారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రతి ప్రైవేట్ వైద్య కేంద్రాల్లో తనిఖీలు నిర్వహిస్తామన్నారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీల్లో ఏవో డాక్టర్ శ్రీనివాసరాజు, డిపీవో డాక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గురప్ప వాగుపై బ్రిడ్జి నిర్మాణం సత్వరమే చేపట్టాలి

**మునగాల, అక్టోబర్ 01 ప్రభాతవార్త**
మండల పరిధిలోని తాడ్వాయి గురప్ప వాగు పొంగి పొర్లుతుండడంతో ప్రజల ప్రయాణ రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, ప్రజల సౌకర్యార్థం సత్వరమే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోట రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాగుపై బ్రిడ్జిని ఏర్పాటు చేయకపోవడంలో ఏర్పడుతున్న ఇబ్బందులను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర భంగా స్థానిక ప్రజలతో కలిసి మాట్లాడారు. తాడ్వాయి వాగుపై బ్రిడ్జి నిర్మాణం లేకపోవడంతో తాడ్వాయి గ్రామంతో పాటు గ్రామం మీదుగా ప్రయాణించే సుమారు 10 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి నిధుల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని లేని పక్షంలో గ్రామ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఆయన వెంట యువజన సంఘాల నాయకులు జిల్లేపల్లి శ్రీనివాస్, మాతంగి శోభన్‌బాబు, సైదులు, కోట వెంకన్న, కోట అంజి తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గాదేవి

**అనంతగిరి, అక్టోబర్ 01 ప్రభాతవార్త** మండలంలో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శనివారం మహాలక్ష్మి అవతారంలో దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. మండల కే ంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో వేడుకలు కొనసాగుతున్నాయి. అభిషేకాలు, హోమాలు భక్తిశ్రద్ధలతో చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. అర్చకులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**అనంతగిరి, అక్టోబర్ 01 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదేశానుసారం టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష అధ్యక్షతన ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ చేయడం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి శనివారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ గిరిజనులకు 6 శాతం ఉన్న రిజర్వేషన్లను 10 శాతానికి పెంచిన గిరిజన బాంధవుడు కెసిఆర్ అని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులంతా కెసిఆర్ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, భూక్యా లలిత శ్రీనుబాబు, భూక్యా నాగరాజు, దారావత్ రామకృష్ణ, భార్గవ్ నాయక్, తులసీరామ్, మాలోతు ఉదయ్‌కుమార్, సుబ్బారావు, తరుణ్, వెంకటేష్, బాణావత్ శంకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆపద్బాంధవుడు సీఎం కెసిఆర్

**ఆలేరు టౌన్, అక్టోబర్ 01, ప్రభాతవార్త:**
గిరిజనుల ఆపద్బాంధవుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు మాలోత్ నరేష్ నాయక్ అన్నారు. శనివారం న పట్టణ కేంద్రం లో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, అనంతరం ఎస్ టీ రిజర్వేషన్ 6 నుంచి 10 శాతం పెంచిన సందర్భంగా కెసిఆర్ చిత్రపటానికి బస్టాండ్ సమీపంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో తేజవత్ తిరుపతి,మాలోతు మధు,తేజవత్ నగేష్,మాలోత్తి చిన్న,కేతావత్ ప్రభాస్,శ్రీకాంత్ నాయక్,శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# విఆర్ కళాశాల లో ఘనంగా ప్రెషర్స్ డే వేడుకలు

**ఆలేరు టౌన్, అక్టోబర్ 01, ప్రభాతవార్త:**
ఆలేరు పట్టణ కేంద్రంలో లో విఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులతో ప్రెషర్స్ డే వేడుకలు ప్రిన్సిపల్ నాలం అయ్యప్ప అధ్యకతన అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. శనివారం న స్థానిక పద్మావతి గార్డెన్ లో జరిగిన కార్యక్రమం కు పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం, కాళోజీ పురస్కార అవార్డు గ్రహీత హరగోపాల్ లు ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ. క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులు అభ్యసిస్తే తప్పక విజయం సాధిస్తారని,ఇంటర్మీడియట్ ద్వారా విద్యార్థుల భవిష్యత్తు కి లక్ష్యం ఏర్పడుతుందని,ఎలాంటి చెడు అలవాట్లకు అలవాటు కాకుండా తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కటకం వెంకటరామయ్య, అధ్యాపకులు ఉప్పలి రాజు, పరుషారాములు, మానస, భాస్కర్, మధుసూదన్, వీరచారి,కమలాకర్,సునంద, కృష్ణ, ఉప్ప చారి, స్వాతి, స్రవంతి, శిరీష,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపన అగరు భత్తి మార్కెట్ లోకి విడుదల

**ఆలేరు టౌన్, అక్టోబర్ 01, ప్రభాతవార్త:**
వ్యాపన రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఆధ్వర్యంలో తయారు చేయబడిన అగరుబత్తులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మరియు అదనపు కలెక్టర్ దీపక్ తివారీ మార్కెట్ లోకి విడుదల చేశారు. వ్యాపన ఎఫ్ పి సి చెందిన మహిళ రైతులు యాదాద్రి దేవస్థానంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కి అలంకరించిన పవిత్రమైన పువ్వుల నుండి అగరు బత్తుల తయారీకి శ్రీకారం చుట్టారు. అని అగరు బత్తులు వ్యాపన పేరు మీదుగా మార్కెట్ లోకి విడుదల అయ్యాయి.. వ్యాపన ఎఫ్ పి సి శ్రీ లక్ష్మి నరసింహా స్వామి అలంకరించిన పువ్వుల నుండి అగరు బత్తులు తయారు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పీడీ మందాడి ఉపేందర్ రెడ్డి, డి ఎస్ ఎహ్ నీ అన్నపూర్ణ, వ్యాపన డైరెక్టర్లు చీర శ్రీనివాస్,గట్టికొప్పుల మచెందర్, దూసరి రాఘవేంద్ర, పల్లా జితేందర్ రెడ్డి, వడ్డేపల్లి సుదీర్, రాజశేఖర్, మధు, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు ఆసరా గా ఆసరా పెన్షన్

**నాగారం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**
వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఆసరా పెన్షన్ ఎంతో ఆసరాగా ఉంటుంది ఎంపీపీ కూరం మణి వెంకన్న అన్నారు. శనివారం నాగారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో ఆసరా పెన్షన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వృద్ధులైన తల్లిదండ్రులు జరుగుతున్న అవమానాలను గుర్తించి వారి బాధలు తొలగించడం కోసం ఆసరా పెన్షన్ 2000 నుంచి 3000 వరకు అందజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగుల మీరా, ఉప సర్పంచ్ శ్రీనివాస్ వార్డ్ మెంబర్స్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీకొన్న కారు

## రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి

**తుంగతుర్తి, అక్టోబర్ 01, ప్రభాతవార్త:**
ఆటోను కారు బలంగా ఢీకొనడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని స్టేడియం శివారులో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది పోలీసులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన మిట్ట గడుపుల మనోజ్, మిట్ట గడుపుల నవీన్ ,పాల్వాయి వెంకటేష్ ,మిట్ట కడుపులో మిట్ట గడుపుల రవి లు కలిసి వివిధ పనుల నిమిత్తము తుంగతుర్తి కి వచ్చారు. గత వారం రోజుల క్రితం మనోజ్ నూతనంగా ఆటోను కొనుగోలు చేసినట్లు సమాచారం. అప్పటికే సమయం రాత్రి కావడంతో పనులు ముగించుకుని రాత్రి 9 గంటల ప్రాంతంలో స్వగ్రామానికి బయలుదేరారు అప్పటికే వర్షం భారీ స్థాయిలో కురుస్తుండటంతో ఆటో తుంగతుర్తి శివారులో ఉన్న 365 జాతీయ రహదారిపై చేరుకొని వెళుతుండగా అదే సమయంలో హైదరాబాదు నుండి మహబూబాబాద్ కు వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి ఆటోను బలంగా ఢీకొంది దీంతో కారు మూడు పల్టీలు కొట్టి రోడ్డు పక్కన గుంతలో పడిపోయింది కారు ఆటోను ఢీకొనడంతో ఆటో నుజ్జు నుజ్జు అయి ఆటోలో ప్రయాణిస్తున్న అందరూ రోడ్డుపై చల్లచదురుగా తీవ్ర గాయాలు పడి ఉన్నారు ఇందులో మిట్ట గడుపుల మనోజ్ తండ్రి శ్రీను 16 సంవత్సరాలు. మిట్ట గడుపుల మనోజ్ తండ్రి రాములు 22 సంవత్సరాలు . అక్కడికక్కడే మృతి చెందారు. మిట్ట గడుపుల నవీన్. మిట్ట గడుపుల రవి పాల్వాయి వెంకటేష్ లకు తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స నిమిత్త కోసం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ ఆడబిడ్డలకు కెసిఆర్ పెద్దన్న

**పెన్ పహాడ్ అక్టోబర్ 01 ప్రభాత వార్త :**
మండల పరిధిలో చిన్న గారే కుంట తండా, దుపహాడ్,మాచారం, గ్రామాల్లో బతుకమ్మ చీరల పంపిణీని సర్పంచులు ధారవత్ శాలిబాయ్, బిట్టు నాగేశ్వరరావు,బొల్లాక సైదమ్మ అధ్యక్షతన జరిగినదిముఖ్య అతిథులుగా మండలం ఎంపీపీ నెమ్మాది బిక్షం హాజరై ప్రారంభించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలకు కెసిఆర్ పెద్దన్న అని అన్నారు దసరా కానుకగా ప్రతి ఆడబిడ్డ కు చీరలు పెట్టిన పెద్దన్న కెసిఆర్ అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ మధ్యల గీతాంజలి, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సోమయ్య, గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జడ వీరయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, డీలర్ రాజు, నాయకులు మల్లెపల్లి వీరభద్రం, ఆర్తి శ్రీనివాస్, వార్డ్ నెంబర్స్ మ సనం పద్మ, నన్నే పంగ గురవయ్య, గ్రామ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

**సూర్యాపేట, అక్టోబర్ 01, ప్రభాతవార్త:**
అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని జిల్లా నాయకులు శనగాని రాంబాబు గౌడ్, స్థానిక కౌన్సిలర్ బత్తుల లక్ష్మీ జానీ లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 24 వ వార్డు సీతారాంపురం అఫ్జల్ రైస్ మిల్లు సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీ కనకదుర్గమ్మ విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలన్నారు భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి కృప సూర్యాపేట ప్రజలపై ఉండి ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గునుగంటి వంశీ,ఉత్సవ కమిటీ సభ్యులు పల్సర్ నరేందర్,పోతురాజు సైదులు, మురళి,సంతోష్,అన్నదానం దాత గుండాల సందీప్,సాయి, అభిలాష్,విగ్రహ దాత తోకల శ్రీనివాస్,దిండు కళ్యాణ్,బోళ్ల రాజేష్,సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాలక్ష్మి అలంకరణలో దుర్గామాత

**చిట్యాల రూరల్, అక్టోబర్ 01 ప్రభాతవార్త**



దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మండలంలోని వెలిమినేడు గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో నెలకొల్పిన శ్రీ దుర్గాదేవి అమ్మవారు శనివారం శ్రీ మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మండపం వద్ద భక్తులు హోమం జరిపించి ప్రత్యే పూజల్లో పాల్గొన్నారు. అలాగే మండలంలోని ఆరెగూడెం గ్రామంలో దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారికి ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో అంతటి నర్సింహ, పారిజాత, రవితేజ, జ్ఞానిత, శీలం శివకృష్ణ, సునయన, గుండాల లింగస్వామి, వెల్లి రాఘవరెడ్డి, అంశాల అనిల్, పబ్బు సందీప్, పరమేష్, భానుప్రకాష్‌రెడ్డి, వెంకటేష్, సంతోష్ కిషోర్, నాగరాజు, గణేష్, నితిన్, తరుణ్, భాను, వెంకటేష్, రాము, సిద్ధు, లక్ష్య తదితరులు పాల్గొన్నారు.

# మామిడి వెంకులు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

**పెన్ పహాడ్ అక్టోబర్ 02 ప్రభాత వార్త:**
మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన జెడ్పిటిసి మామిడి అనిత మామ మామిడి చిన వెంకులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి వెంకులు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుమారులు మామిడి వెంకటయ్య,మామిడి అంజయ్య లను వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, జడ్పిటిసి మామిడి అనిత అంజయ్య, మామిడి వెంకటయ్య, సర్పంచులు బిట్టు నాగేశ్వరరావు, మీసాల రమణ దేవయ్య,శ్రీనివాస రెడ్డి, గుట్ట డైరెక్టర్ ఆవుల అంజయ్య నాయకులు, కట్ల నాగార్జున, నారాయణ రెడ్డి మామిడి వెంకటేశ్వర్లు , తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**తుంగతుర్తి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:**
విద్యుత్ షాక్ తో ఓ వ్యక్తి మృతి చెందినసంఘటన మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామ ప్రజలు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం తూర్పుగూడెం గ్రామానికి చెందిన గుండగాని పరుశురాములు, వయసు 55 సంవత్సరాలు తండ్రి పెద్ద పుల్లయ్య వ్యవసాయ పనుల నిమిత్తం తన వ్యవసాయ క్షేత్రంలో విద్యుత్ మోటర్ పెట్టుచుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య ఉపేంద్ర,ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె కలదు.ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి, భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డానియల్ కుమార్ తెలిపారు.

# కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వం

## నెమ్మాది వెంకటేశ్వర్లుసీఐటీయూ జిల్లా అధ్యక్షుడు

**పెన్ పహాడ్ అక్టోబర్ 01 ప్రభాత వార్త**
కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత బ్రిటిష్ కాలం లో పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను రద్దు చేసి లేబర్ కోడులను తీసుకువచ్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో సీఐటీయూ మహాసభ పచ్చి మట్టల పెంటయ్య నగర్ లో జరిగింది. ఈ సందర్భంగా మహా సభకు వల్లపట్ల కృష్ణ, ఒగ్గు నాగయ్య, ఉస్మాన్ అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చి విదేశీ బడా పెట్టుబడి దారుల కొమ్ము కాస్తున్నారని,ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి ప్రయివేటు జపం చేస్తిన్నారని, నల్లధనం మాట మార్చి దింగలకు సద్దులు మోసే పని మోడీ చేస్తున్నారని, దేశంలో ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసి మత విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయనఆరోపించారు...పోరాడి సాధించుకున్న 8 గంటల పనిని ఎత్తి వేసి 12 గంటలు పనిని తీసుక వస్తున్నారని హామాలీలకు,భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని,నిధులు కేటాయించాలని నెమ్మాది డిమాండ్ చేశారు. రాష్ట్రంలో షెడ్యూల్ పరిశ్రమలో ప్రతి 5 ఏండ్ల కొక సారి వేతన సవరణ జీవో అమలు చేయాల్సిన తెలంగాణ ప్రభుత్వం అమలు చేయక పోవడం విడ్డురంగా ఉందన్నారు ఈ మహా సభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు చిన్నప0గి నర్సయ్య, జీఎం పీఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి, సీఐటీయూ జిల్లా నాయకులుమామిడిసుందరయ్య,పిఎన్ఎం వేల్పుల వెంకన్న, గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు దనియాకుల శ్రీను,వగ్గు శ్రీను,వల్లపట్ల కృష్ణ, భాష, ఉస్మాన్, లత్తు సాహెబ్, ఉపేందర్, బిక్షం,తదితరులు పాల్గొన్నారు.

# నేడు గాంధీ గుడికి మండలి చైర్మన్, హైకోర్టు న్యాయమూర్తి రాక

**చిట్యాల రూరల్, అక్టోబర్ 01 ప్రభాతవార్త**
గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని పెద్దకాపర్తి శివారులో జాతీయ రహదారి పక్కన ఉన్న మహాత్మా గాంధీ గుడిలో జరిగే ప్రత్యేక కార్యక్రమాలకు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మాధవిదేవిలు హాజరు కానున్నారని ఆలయ ట్రస్టు సభ్యులు మోర శ్రీపాల్‌రెడ్డి, మోర భూపాల్‌రెడ్డిలు తెలిపారు. వారితో పాటుగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, నారాయణ విద్యా సంస్థల చైర్మన్ పి. నారాయణ, ఏపీ రెడ్డి కార్పోరేషన్ చైర్మన్ సిఎస్ఎన్‌రెడ్డి, గాంధీ గుడి ముఖ్య సలహాదారుడు జోగినపల్లి శ్రీనివాసరావు, ఎఫ్ఎస్ఐ, సిసిఐ చైర్‌పర్సన్ సుభద్రా మహేశ్వరి, డాక్టర్ సిహెచ్. సీత, శైలజలు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు గాంధీ గుడిని సందర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలిపారు.

# మండలి చైర్మన్ గుత్తాను కలిసిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**చిట్యాల రూరల్, అక్టోబర్ 01 ప్రభాతవార్త**



రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మండల పరిధిలోని ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని ఆయన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మొదటిసారిగా మండలి చైర్మన్ గుత్తా ఇంటికి వచ్చిన రాజేశ్వర్‌రెడ్డిని ఆయన శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి యామా దయాకర్, గుర్రంపోడు ఎంపిపి మంచుకొండ వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు తేరట్‌పల్లి హనుమంతు, పట్టణ అధ్యక్షుడు వాసా విద్యాసాగర్, మాజీ సింగిల్‌విండో చైర్మన్ రాచకొండ కిష్టయ్య తదితరులు ఉన్నారు.

# నేడు ప్రభుత్వ కార్యాలయాలు ప్రారంభించినున్న మంత్రి జగదీష్‌రెడ్డి

**మునుగోడు, అక్టోబర్ 01 ప్రభాతవార్త**
మునుగోడు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన గట్టుప్పల్ మండలంలో ప్రజల సౌకర్యార్థం పరిపాలన కార్యాలయాలు అయిన తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ కార్యాలయాలను నేడు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఆయా శాఖల ఉన్నతాధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నాణ్యత ప్రమాణాల మేరకు కొనుగోలుకు సిసిఐ అధికారులు సిద్ధం

**నల్లగొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**
పత్తి పంటకు ప్రైవేట్ మార్కెట్‌లో మద్దతు ధర లభించకుంటే మద్దతు ధర చెల్లించి నాణ్యత ప్రమాణాల మేరకు కొనుగోలుకు సిసిఐ అధికారులు సిద్ధంగా ఉన్నారని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తన చాంబర్‌లో పత్తి కొనుగోళ్లపై సిసిఐ, మార్కెటింగ్, వ్యవసాయశాఖ, తూనికలు, కొలతలుశాఖ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సమావేశలో మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్, జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి సుచరిత, తూనికలు, కొలతలుశాఖ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యాటకుల గమ్యస్థానంగా సాగర్

**నాగార్జునసాగర్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**
నాగార్జునసాగర్‌ను ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఉన్న వనరులు ఏర్పాటు చేయాల్సి ఉన్న సదుపాయాలపై నాగార్జునసాగర్‌లో గత రెండు రోజులుగా యూరోపియన్ యూనియన్ ఏరాస్మస్ ప్లస్ ప్రాజెక్టు ఆర్థిక సహకారంతో ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు శుక్రవారంతో ముగిసింది. నాగార్జునసాగర్‌లోని నాగార్జునకొండ చారిత్రక ప్రదేశంతో పాటు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనం ప్రపంచ పర్యాటకులకు స్వర్గధామంగా మార్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని ప్రొఫెసర్లు అర్కే మిశ్రా, జానకిక్రిష్ణ, లక్ష్మీకుమారి, మచ్చేందర్‌గౌడ్, అరుణలు అభిప్రాయపడ్డారు. తెలంగాణ టూరిజం ఎండి మనోహర్, ఆస్ట్రియా దేశానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ హారాల్డ్‌ఫ్రెడ్, ఇటలీకి చెందిన మార్తఫ్రిల్, స్పెయిన్‌కు చెందిన ఒనాయమ్ డ్రీహా ఆన్‌లైన్‌లో ప్రసంగించారు. ఈ సెమినార్‌లో సుస్థిర పర్యాటక అభివృద్ధిపై పర్యాటక భాగస్వామ్యులను గుర్తించడం, వ్యాపార, ప్రచార అంశాలు, పర్యాటకులకు అనుగుణంగా ఒక పర్యాటక ప్రదేశాన్ని పర్యాటక గమ్యస్థానంగా మార్చే అవకాశాలపై ప్రసంగాలు, ఈ సదస్సులో చర్చించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ పర్యాటక విశ్వవిద్యాలయం అధ్యాపకులు డాక్టర్ సుమంత్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్లు శాంతి సమాధాన, బుద్ధవనం డిజైన్ ఇన్‌చార్జ్ శ్యాంసుందర్‌రావు, పర్యాటక విషయ నిపుణులు కెవి.నరసింహారావు, విజయ విహార్ మేనేజర్ ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఉచిత కరెంట్ ఇస్తున్న ఘనత కెసిఆర్‌కే దక్కింది

## –అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేది టిఆర్ఎస్
## –బిజెపి గెలిస్తే మోటార్లకు మీటర్లు పెడతారు
## –విద్యుత్ కోసం తెలంగాణ రాష్ట్రంలో దర్నా చేయవలసిన అవసరం లేదు
## –మునుగోడులో టిఆర్ఎస్ గెలుపు ఖాయం
## సమావేశంలో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**మునుగోడు రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**



దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు ఉచిత కరెంట్ అందిస్తున్న ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిది అని రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన రైతుల ఆత్మీయ పలకరింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2014ముందు రైతులకు సకాలంలో కరెంట్ అందక తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏలాంటి ధర్నాలు చేయకుండానే 24గంటల ఉచిత కరెంట్ అందిస్తున్న ఘనత టిఆర్ఎస్‌దే అన్నారు. ఈ విషయం తెలంగాణలో ఉన్న ప్రతి రైతుకు తెలుసనని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలోనే అమలు అవుతాయని కులవృత్తులకు చేయూత, మహిళలకు ప్రత్యేక సంక్షేమ పథకాలు టిఆర్ఎస్‌తోనే సాధ్యమని ఆయన తెలిపారు. రైతులు పండించిన పంట కొనేందుకు 7వేల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని 7500కోట్లతో రైతుబంధు రైతులకు ఇస్తున్నామని ఆయన అన్నారు. టిఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయమని బిజెపి గెలిస్తే మునుగోడులో మోటర్లకు మీటర్లు పెట్టడం ఖాయమని ఆయన అన్నారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి కర్నాటి స్వామియాదవ్, మండల పార్టీ అధ్యక్షులు బండా పురుషోత్తంరెడ్డి, భవనం శ్రీనివాస్‌రెడ్డి, దాడి శ్రీనివాస్‌రెడ్డి, పలివెల ఎంపిటిసి చెరుకు కృష్ణయ్య, పూల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# చట్టం ముందు అందరూ సమానులే

## –అధికారులు కూడా మానవ హక్కుల కమీషన్‌ను ఆశ్రయించవచ్చు
## –గర్భిణీ మృతిపై సమాధానం దాటవేసిన మానవ హక్కుల కమీషన్ చంద్రయ్య

**నల్లగొండ టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**



చట్టం ముందు అందరూ సమానులేనని ఎవరికి ఎవరు భయపడవద్దని రాష్ట్ర మానవ హక్కుల కమీషనర్ జస్టిస్ జి.చంద్రయ్య పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరికైనా వ్యక్తిగతంగా గాని, సంస్థగతంగా గాని మానవ హక్కులకు విఘాతం కలిగితే హెచ్‌ఆర్సీని ఆశ్రయించవచ్చని తెలిపారు. హక్కులతో పాటు తమకున్న విధులను కూడా తూచ తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు కూడా తమ హక్కులకు భంగం ఏర్పడితే మానవ హక్కులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. మానవ హక్కులపై రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో మానవ హక్కుల కోర్టుకు జడ్జీలను కూడా నియమించినట్లు పేర్కొన్నారు. సమాజంలో ముఖ్యమైనది న్యాయ వ్యవస్థనేనని అన్నారు. విద్య, వైద్య రంగాలు అభివృద్ధి సాధిస్తే అన్ని రంగాలు అభివృద్ధి సాధిస్తాయని తెలిపారు. ఇటీవల నల్లగొండ జిల్లా కేంద్ర ఆసుపత్రిలో మృతి చెందిన బాలింత అఖిల, నాలుగురోజుల పసికందు మృతిపై వివరణ ఇవ్వాలని పత్రికా విలేకర్లు కోరగా అందుకు మానవహక్కుల కమీషన్ చంద్రయ్య సమాధానాన్ని దాటవేసి ముందుకు సాగారు. నాలుగు రోజుల పసికందు మృతిపై సమగ్ర విచారణ చేపడతామని బాధితులకు హామీ ఇచ్చారు. సమావేశంలో డిఎంహెచ్ఓ మల్ల కొండల్‌రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ లచ్చునాయక్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, డిసిహెచ్ మాతృనాయక్ ఉన్నారు.

# ఆడపడుచులను గౌరవించడం సంప్రదాయం



**నడిగూడెం, అక్టోబర్ 01 ప్రభాతవార్త**
బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులను గౌరవించడం సంప్రదాయమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలంలోని కరివిరాల, చెన్నకేశవాపురం, శ్రీరంగాపురం గ్రామాల్లో శనివారం బతుకమ్మ చీరెలను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతి సంవత్సరం బతుకమ్మ చీరెలను ఆడపడుచులకు కానుకగా ఇస్తున్నారన్నారు. మహిళా సంక్షేమానికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి సమర్ధవంతంగా అమలు చేస్తున్నారన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, కిసిఆర్ కిట్, పెన్షన్‌లు, బతుకమ్మ చీరెలు తదితర పథకాలను మహిళల అభివృద్ధికి ప్రవేశపెట్టారన్నారు. విద్యుత్ సమస్య లేకుండా చూశారన్నారు. రైతులకు రైతుబంధు పథకాన్ని అమలు చేసి వారి అభివృద్ధికి తోడ్పడ్డారన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారు. ఉపేంద్రమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రూ. 20 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, నాయకులు సురేష్, అనంతుల ఆంజనేయులు, శ్రీనివాసరెడ్డి, ఉపేందర్, దేవబత్తిని వెంకటనర్సయ్య, రణబోతు రమాదేవి, సురేందర్‌రెడ్డి, జలీల్, రాంరెడ్డి, నాగేశ్వరరావు, వెంకటాచారి, శ్రీనివాస్, ఎంపిడివో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

# దర్శనీయ క్షేత్రం... గాంధీ మహాత్ముని ఆలయం

.కనిపించని దేవుడి కన్నా కనిపించే దేవుడే మిన్న
.గాంధీలో దైవతా ్వన్ని గుర్తించిన ప్రముఖులు
.గాంధీకి గుడి కట్టిన మహాత్మా చారిటబుల్ ట్రస్టు



**చిట్యాల రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త**
హింసకు తావు లేకుండా ఒక్కడే తానై ముందుకు నడుస్తూ కోట్లాది మంది ప్రజలకు స్ఫూర్తిగా నిలిచి శాంతి, అహింసను ఆయుధాలుగా చేసుకుని అహింసా పద్దతిలో దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిన సమరయోధుడు జాతిపిత మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ. దేశానికి సా ్వతంత్ర్యం సిద్దించడంలో ముందుండి ఉద్యమాన్ని నడిపించిన గాంధీని దేశ జాతిపితగా ప్రజపలు సంభోదిసా ్తరు. పరుల భాదలను తన భాదలుగా భావించగలిగిన వారే అసలైన మహనీయులుగా బలంగా నమ్మి ఆచరించారు గాంధీ. ఆయనలో దేశ ప్రజలు మహాత్ముడిగా భావించి ఎంతో ప్రేమతో ఆయనను మహాత్మా గాంధీ అని పిలుచుకుంటున్నారు. గాంధీ సిద్ా ్ధంతాలను భావితరాలకు తెలియజేసేందుకు ఆయన అభిమానులు ఏకంగా మహాత్ా ్మ గాంధీకి గుడిని కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. నిజమే... గాంధీకి గుడి కట్టించారు... మహాత్మా గాంధీపై ఉన్న అభిమానంతో భగవంతుడితో సమానంగా భావించి మహాత్మా గాంధీకి గుడిని కట్టించారు. తెలంగాణ రాష్ట్రంలోని నల్లగొ ండ జిల్లా చిట్యాల మండల పరిధిలోని పెద్దకాపర్తి గ్రామంలో గాంధీ గుడి నిర్మించబడింది. గాంధీ గుడిలో నిత్యం మహాత్మా గాంధీకి పూజలు నిర్వహిస్తున్నారు. మహాత్ా ్మ గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయనను స్మరించుకుందాం.

**భగవంతుడు కనబడడు.** ఎదుటి వారిలో చేసే సాయంతో కనబడతాడు. అందుకే కనిపించని దేవుడి కన్నా కనిపించే దేవుడే మిన్న అంటారు. శ్రీకృష్ణుడు, రాముడు, ఏసుక్రీసు, గౌతమబుద్దుడు, మహావీరజైన్, షిర్డి సాయిబాబా మానప రూపంలో జన్మించి దైవత్వాన్ని మూర్తీభవిచబడ్డారు. సత్యం, అహింస, శాంతి అంటూ ప్రతి ఒక్కరు సత్యాన్ని పలుకుతూ హింసను విడనాడి శాంతియుతంగా జీవించాలంటూ జాతిపిత మోహన్‌దాస్ కరమ్ చంద్ గాంధీ నోట పలికిన మాటలు, గాంధీలోని దైవత్వంలో ఆయనకు గుడిని చుట్టాలనే ఆలోచనతో మహాత్మా చారిటబుల్ ట్రస్టు పేరిట ట్రస్టును ఏర్పాటు చేసి దాతలు అందించిన విరాళాలతో చిట్యాల మండల పరిధిలోని పెద్దకాపర్తి వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాకు చెందిన మోర శ్రీపాల్‌రెడ్డి, మోర భూపాల్‌రెడ్డిలతో కలిసి మరికొంత మంది మహాత్మా చారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేసి గాంధీ గుడిని నిర్మించారు.

**గాంధీ గుడి ప్రత్యేకత:**
ఆలయంలో మేలైన నల్లరాతితో చేసిన గాంధీ విగ్రహం, ధర్మచక్రం ప్రతిష్టించారు. గుడి కింది అంతస్తులో ధ్యాన మందిరం, సమీపంలో పంచభూతాలు, నవగ్రహ దేవతల విగ్రహాలను నెలకొల్పారు. వీటితో పాటు తులసి కోటను ఏర్పాటు చేశారు. గుడిలో పూజల అనంతరం డ్రైఫ్రూట్స్‌తో చేసిన ప్రసాదాన్ని అందించడం ప్రత్యేకత. ఈ గుడిలో జైన దిలావర్‌లో ఉపయోగించే ఘంటానాదం ఉంటుంది. దీనిని సుత్తితో కొట్టినప్పుడు ఓం అనే శబ్దంతో ఆలయ ప్రాంగణం మారుమోగుతుంది.

**గాంధీలో దైవత్వం గుర్ి్తంచిన ప్రముఖులు:**
భారతదేశానికి బ్రిటీష్ పాలకుల నుండి విముక్తిని కలిగించేందుకు ఉప్పు సత్యాగ్రహాలు చేపట్టి హింసకు తావు లేకుండా శాంతియుతంగా సా ్వతంత్ర్యం కోసం దేశం మొత్తాన్ని ఒకేతాటిపైకి గాంధీ నిలిపారని, గాంధీలో దైవత్వాన్ని ఎంతో మంది గుర్తించారని మహాత్మా చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు శ్రీపాల్‌రెడ్డి,



భూపాల్‌రెడ్డిలు తెలిపారు. ఆనాటి కాలంలోనే గాంధీలో దైవతా ్వన్ని ఎంతో మంది చూశారు. శ్రీకృష్ణుడు, రాముడు, ఏసుక్రీసు, గౌతమబుద్దుడు, మహావీరజైన్, షిర్డి సాయిబాబా మానవ జన్మలో వారు దైవత్వాన్ని మూర్తీభవించబడ్డారు. అదే విధంగా సత్యం, అహింస, శాంతి అని భోదించిన గాంధీలో కూడా దైవత్వం కనిపించడంతో మహాత్మా అని సంభోదించారు. ప్రముఖ శాస్త్రవేత్త ఐన్‌స్టీన్, దివంగత ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, రవీంధ్రనాథ్‌ఠాగూర్, ఫ్రెంచ్ తత్వవేత్త రోలాండ్, మార్టిన్ లూదర్ కింద్‌లతో పాటు పలువురు గాంధీలో ఆనాడే దైవత్వాన్ని గుర్తించారు. రాబోయే తరాల వారు గాంధీకి గుడిని నిర్మిస్తారని చెప్పారు. దేశానికి సా ్వతంత్ర్యం సాధించిన ఘనత గాంధీదేనని అందుకే ఆయనను ప్రజలు మహాత్మా గాంధీ అని సంభోదిస్తుంటారు. ప్రముఖుల మాటలు నిజం చేయాలనే ఆలోచనతో తాము గుడి కట్టాలని నిర్ణయించుకున్నామన్నారు.
2004లో మహాత్మా చారిటబుల్ ట్రస్టు... నాలుగు ఎకరాల్లో గాంధీ

**గుడి నిర్మాణం:**
మహాత్మా గాంధీకి గుడి నిరి ్మంచాలనుకున్నాక శ్రీపాల్‌రెడ్డి, భూపాల్‌రెడ్డిలతో పాటు మరి కొంత మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాలోని నరసారావుపేటలో 2004లో మహాత్మా చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేశారు. ట్రస్టీగా మోర శ్రీపాల్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా మోర భూపాల్‌రెడ్డి, ట్రస్టీలుగా డాక్టర్ చిట్టాల సీత, డాక్టర్ మోర రాణా, డాక్టర్ మోర వీణ, కార్యదర్శులుగా పారుపల్లి వెంకటకృష్ణారావు, సంగోజు నాగరాజు, సైకం నర్సారెడ్డిల బృందం నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద జాతీయ రహదారి పక్కన సుమారు నాలుగు ఎకరాల భూమిని కొనుగోలు చేసి గాంధీ గుడిని నిర్మించేందుకు ప్రయత్నాలు చేశారు. నాలుగు ఎకరాల విశాలమైన ప్రాంతంలో 2012, అక్టోబర్ 2వ తేదీన సర్వమత ప్రార్ధనలతో గాంధీ గుడి నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. నిర్మాణం పూర్తి అయ్యాక గాంధీ విగ్రహాని ్న 2014, సెప్టెంబర్ 15వ తేదీన శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, అర్చనలు, హోమాలను నిర్వహించి గర్బగుడిలో ప్రతిష్టాపన చేశారు.



**మహాత్మా గాంధీకి నిత్య పూజలు:**
దేవాలయాల్లో దేవుడికి భక్తులు పూజలు నిర్వహించే మాదిరిగానే గాంధీ గుడిలో మహాత్మా గాంధీకి నిత్యం పూజలు, దూపదీప నైవేద్యాలు జరుపుతుంటారు. పూజారి ఉదయం, సాయంకాలం గర్బగుడిలోని గాంధీ విగ్రహానికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి హారతి ఇస్తారు. జాతీయ రహదారి వెంబడి వెళ్లే ప్రయాణీకులు, స్థానికులు గాంధీ గుడిని సందర్శించి మహాత్మా గాంధీకి పూజలను నిర్వహిసు ్తంటారు.

**గర్బగుడి చుట్టూ 30 పవిత్ర పుణ్యక్షేత్రాల మట్టి:**
జీవిత కాలంలో ఒక్కసారైనా దేశంలోని పుణ్యక్షేత్రాలను దర్శించాలని ఎంతో మందికి కోరిక ఉంటుంది. అలాంటి కోరికను నెరవేర్చేందుకు ఆలయ ట్రస్టీలు దేశంలోని పుణ్య క్షేత్రాల నుండి మట్టిని సేకరించి గాంధీ గుడిలో గర ్బగుడి చుట్టూ గోడకు అమర్చారు. జమ్ము వైష్ణవి దేవి, మధుర శ్రీ కృష్ణ, ఉజ్జయిని మహాకాళేశ్వర్, గువహతి కామాఖ్య, త్రివేణి సంఘమం, కలకత్తా కాళి, పూరి జగన్నాధ్, హరిద్వార్, కేదార్‌నాధ్, బద్రీనాద్, తిరుమల తిరుపతి, కంచి కామాక్షి, మధురై మీనాక్షి, చిదంబరం, రామేశ్వరం, ముంబాదేవి, సిద్ది వినాయక, మహాలక్ష్మి, అనంతపద్మనాభస్వామి ఆలయాలతో పాటు హాజీ అలీదర్గా, బోధ్‌గయా, జైన దిలవార్ మహాత్మా గాంధీ జీవితంతో ముడిపడి ఉన్న పోరుబందరు, సబర్మతి, వార్ధా, గాంధీ స్మృతి, రాజ్‌ఘాట్‌లతో పాటు పలు పుణ్యక్షేత్రాల పవిత్రమైన మట్టిని భక్తుల సందర్శనార్ధం గర్బగుడి చుట్టూ పేటికలలో అమర్చబడింది.

**పవిత్ర గ్రంధములు:**
అన్ని మతాలకు చెందిన వారికి గాంధీ గుడికి ఆహ్వానం అంటూ పవిత్ర గ్రంధములను గుడిలో ఏర్పాటు చేశారు. భగవద్గీత, ఖురాన్, త్రిపీఠకములు, జైనవాణి, గురుగ్రంధ్, గాంధీజి రచించిన సత్యశోధన ప్రతులను గుడిలో భక్తుల కోసం ఏర్పాటు చేశారు. గుడికి వచ్చిన భక్తులు గ్రంధ పఠనం చేస్తుంటారు.
పంచభూతముల మందిరం:
సృష్టికి కారకమైన పంచ భూతములకు గాంధీ గుడి ఆవరణలో గుడి ఏర్పాటు చేశారు. గాలి, నీరు, నింగి, అగ్ని, భూమి కొలువైన విధంగా విశిష్టంగా ఏర్పాటు చేయబడింది. ప్రకృతి కరుణించాలని వ్యవసాయ సాగు రైతులను అందరినీ సంతోషంగా ఉండాలని పచ్చదనం వెల్లివిరియాలని ధాన్యపు రాశులు తమ ఇంట నిండాలని భక్తులు పంచ భూతములను దరి ్శంచుకుని మొక్కుకుంటారు.

**నవగ్రహములు:**
దేవాలయంలో నవగ్రహములను ఏర్పాటు చేసే విధంగా గుడిలో నవగ్రహములకు గుడి నిర్మించారు. నవగ్రహ దేవతలు కొలువైన విధంగా గుడిని నిర్మించగా భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహిస్తుంటారు.

**మొకు ్కలు తీర్చే చెట్టు:**
ఆలయానికి వెళ్లే భక్తులు తమ మొక్కులు తీరాలని కోరుకుంటారు. అదే విధంగా గాంధీ గుడిలో మహాత్మా గాంధీకి పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు తమ కోరికలు తీరాలని మహాత్మా గాంధీని వేడుకుని ఆలయం వెలుపల ఉన్న మొక్కులు తీర్చే చెట్టుకు ముడుపులు కడుతుంటారు. తమ కోరికలు నెరవేరాలని ఆలయంలో కంకణదారణ, పూజా కార్యక్రమాలు నిర్వహించాక మనసులో గాంధీ దేవుడిని స్మరిస్తూ అభీష్ట సిద్ది కొరకు కోరికలను కోరుకుని వట వృక్షమునకు భక్తులు ముడుపులు కడుతుంటారు.

**ధ్యాన మందిరం:**
ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరికి ధ్యానం ఎంతో అవసరమని మహాత్మా గాంధీ చెప్పేవారు. గాంధీ గుడికి వచ్చే భక్తులు ప్రశాంతత కోసం ధ్యాన మందిరంలో ధ్యానం చేసేందుకు విశాలమైన మందిరాన్ని ఏర్పాటు చేశారు. శ్వేత వర్ణంలో ధ్యాన ముద్రలో ఉన్న గాంధీ విగ్రహం ఎదుట భక్తులు ధ్యానం చేసుకుంటారు. ధ్యానంతో మెదడు, మనసుకు ఎంతో ప్రశాంతత కలుగుతుంది.
గాంధీకి గుడి కట్టడం జీవితంలో మరువలేనిది: మోర శ్రీపాల్‌రెడ్డి, మహాత్మా చారిటబుల్ ట్రస్టు, ట్రస్టీ(సిటిఎల్ 04)
గాంధీ కూడా భగవంతుడే. ఎంతో మంది గాంధీలో దైవత్వాన్ని చూసి మహాత్మా అన్నారు. గాంధీకి గుడి కట్టాలనే ఆలోచన రావడం ఎంతో సంతృప్తినిచ్చింది. గుడిని కట్టి ప్రారంభించాక పూజలు ప్రారంభించడం చెప్పలేనిది. గాంధీ గుడి నిర్మాణం తన జీవితంలో మరువలేనిది. ఆత్మ సంతృప్తి కలిగింది.
ఎదుటి వారిలో కనిపించని దైవత్వం ఎక్కడా కనిపించదు: మోర భూపాల్‌రెడ్డి, మహాత్మా చారిటబుల్ ట్రస్టు, గౌరవ అధ్యక్షుడు(సిటిఎల్ 05)
ఆపదలో ఉన్న వారికి సహాయం చేసి ఆదుకోవడంలో ఉన్న సంతృప్తి ఎందులోనూ ఉండదు. ఎదుటి వారిలో కనిపించని దైవత్వం ఎక్కడా కనబడదు. సాయం చేసిన వారిని ప్రతి ఒక్కరూ దేవుడిగా చూస్తారు. ప్రతి ఒక్కరూ ఎదుటి వారిలో దైవత్వాన్ని చూడాలి.



# రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**నడిగూడెం, అక్టోబర్ 01 ప్రభాతవార్త**
దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని నడిగూడెం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఈ నెల 2 నుండి 9 వరకు నడిగూడెంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడలను నల్లగొండ పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలు ప్రారంభిస్తారన్నారు. ఎంట్రీ ఫీజు రూ. 800 చెల్లించి టీమ్ పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. ప్రధమ బహుమతి రూ. 30,016, ద్వితీయ రూ. 20016, తృతీయ బహుమతి రూ. 15,016, చతుర్ధ బహుమతి రూ. 12,016, పంచమ బహుమతి రూ. 10,016లు ఇవ్వనున్నట్లు తెలిపారు. దాతల సహకారంతో టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కంచర్ల

**టనల్లగొండ టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**
సద్దుల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మకుంట, వల్లభరావు చెరువు వద్ద అత్యంత వైభవంగా భారీ ఎత్తున నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్లను నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి, ఆర్డీఓ జగన్నాథరావు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటా ్లడుతూ సద్దుల బతుకమ్మను మొదటిసారిగా పెద్ద ఎత్తున బతుకమ్మ కుంట వల్లభరావు చెరువు వద్ద నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట సుంకరి మల్లేష్‌గౌడ్, జాన్‌శాస్త్రీ, పెరిక ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్‌పాలిటి:

రాజ్యాంగ ప్రవేశిక:
ప్రవేశిక రాజ్యాంగానికి ఉపోద్ఘాతం, పీఠిక, మాతృక వంటిది.
భారత రాజ్యాంగం ప్రవేశికతో ప్రారంభమవుతుంది.
1946, డిసెంబరు 13న రాజ్యాంగ పరిషత్‌లో జవహర్‌లాల్‌నెహ్రూ ప్రవేశపెట్టిన లక్ష్యాలు ఆశయాల తీర్మానం ప్రవేశికకు మూలాధారం.
భారతదేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పునాదులను ఆధారం చేసుకుని, భవిష్యత్తులో మన రాజ్యాంగం సాధించాల్సిన లక్ష్యాలు, ఆశయాలను రాజ్యాంగ నిర్మాతలు భారత రాజ్యాంగ పీఠికలో పొందుపరిచారు.

ప్రవేశికకు ప్రేరణ:
అమెరికా రాజ్యాంగం:
రాజ్యాంగ ప్రవేశికను అమెరికా నుంచి గ్రహించారు.. అమెరికా రాజ్యాంగం కూడా ప్రవేశికతోనే మొదలవుతుంది.
ప్రెంచి విప్లవం: ప్రవేశికకు మూలాధారమైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం అనే భావనలను ఫ్రెంచి విప్లవం నుంచి తీసుకోవడం జరిగింది.
రష్యా విప్లవం: సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అనే ఆదర్శాలను రష్యా విప్లవం నుంచి సంగ్రహించాం.
లక్ష్యాల తీర్మానం: జవహర్‌లాల్ నెహ్రూ అందించిన చారిత్రక లక్ష్యాల, ఆశయాల తీర్మానం రాజ్యాంగ రూపకర్తల ప్రవేశికను రూపొందించడంలో దిక్సూచిలా పనిచేసింది.

ప్రవేశిక:
భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ
-సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని
-ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం ఆరాధనల్లో స్వాతంత్ర్యాన్ని చేకూర్చడానికి,
-వారందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతి ఐక్యతను, అఖండతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి సత్యనిష్ఠపూర్వకంగా తీర్మానించుకుని 26, నవంబరు 1949న మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి, శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాం..

ప్రవేశిక అర్థవివరణ:
భారత రాజ్యాం ప్రవేశికను నాలుగు విభాగాలుగా విభజించి అధ్యయనం చేయవచ్చు.
1. అధికారానికి మూలం: భారత ప్రజలమైన మేము చిత్తశుద్ధితో ఈ రాజ్యాంగాన్ని రూపొందించి, అంగీకరించి, చట్టరూపంగా మాకు మేము సమర్పించుకుంటున్నాం. దీని ప్రకారం భారత రాజ్యాంగం ప్రజలకు బాధ్యత వహించే వ్యవస్థను రూపొందించింది. అన్ని ప్రభుత్వ వ్యవస్థల అధికారానికి మూలం ప్రజలు.
2. ప్రభుత్వ స్వరూపం: సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్రగా పేర్కొన్నారు.

సార్వభౌమాధికారం:
భారతదేశం 1947, ఆగస్టు 15న సర్వస్వతంత్ర దేశంగా అవతరించింది. దీని ప్రకారం మన దేశ అంతరంగిక వ్యవహారాల్లో ఇతర దేశాలు జోక్యం చేసుకోకూడదు. ప్రపంచ దేశాలతో స్నేహం, శాంతి, విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసం ఐక్యరాజ్యసమితిలో మనం సభ్యత్వం తీసుకున్నాం. అంతర్జాతీయ సంస్థల్లో భారతదేశం సభ్యత్వం తీసుకున్నప్పటికీ భారతదేశ సార్వభౌమత్వానికి ఎలాంటి ఆటంకం ఉండదు.
సామ్యవాదం:
1955లో ఆవడి జాతీయ కాంగ్రెస్ సమావేశంలో సామ్యవాద తరహా ప్రజాస్వామ్యం తమ లక్ష్యం అని మన తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రవేశికను సవరించి సామ్యవాద అనే పదాన్ని రాజ్యాంగానికి చేర్చింది. దీనిని సోవియేట్ యూనియన్ నుంచి తీసుకున్నారు. సామ్యవాదం అంటే ఆర్థిక న్యాయాన్ని, సమానత్వాన్ని సాధించి, వనరులను సామాజిక ప్రయోజనాలకు వినియోగించడం.
1982లో సుప్రీంకోర్టు డి.ఎస్.నకార వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో తీర్పుచెబుతూ, ఆర్థిక, సాంఘీక, జీవన ప్రమాణాల అసమానతలను రూపుమాపడం, కార్మికుందరికీ పుట్టినప్పటి నుంచి చనిపోయేంత వరకు సరైన జీవన ప్రమాణాన్ని సమకూర్చడమే సామ్యవాద లక్ష్యం.
లౌకిక:
ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సరవణ చట్టం ద్వారా లౌకిక అనే పదాన్ని రాజ్యాంగానికి చేర్చింది. ప్రభుత్వ వ్యవహారాల్లో మత ప్రమేయం లేని రాజ్యాంన్ని లౌకిక రాజ్యం అంటారు. దీని ప్రకారం రాజ్యానికి అధికార మతం అంటూ ఉండదు. మత వ్యవహారాల్లో రాజ్యం తటస్థంగా ఉంటుంది. ప్రభుత్వ విద్యాలయాలు, ప్రభుత్వ ధనసహాయం పొందే విద్యాలయాల్లో మతబోధన నిషేధం. మనదేశం అనాదికాలం నుంచి మత సామరస్యాన్ని అనుసరిస్తుంది. భారతదేశం బౌద్ధ, జైన మతాలకు పుట్టినిల్లు. విభిన్న మతాలు మనదేశంలో ఉన్నాయి.
ఎస్.ఆర్. బొమ్మై కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ లౌకికతత్వం అనేది భారత రాజ్యాంగ మౌలిక లక్షణమని పేర్కొంది.

ప్రజాస్వామ్యం:
అబ్రహం లింకన్ అభిప్రాయం ప్రకారం ప్రజాస్వామ్యం అంటే ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల యొక్క ప్రభుత్వం. ఆర్టికల్ 326 ప్రకారం మనదేశంలో 18 ఏళ్లు నిండిన వయోజనులందరికీ కుల, మత, జాతి, వర్గ, లింగ వివక్షతో సంబంధం లేకుండా సార్వత్రిక వయోజన ఓటు హక్కు కల్పించారు. నిర్దిష్ట కాల పరిమితిలో ఎన్నికలు నిర్వహించి, ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధుల ద్వారా బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తున్నారు. ఈ ప్రక్రియలో ప్రజల విశ్వాసం మేరకే ప్రభుత్వాల మనుగడ కొనసాగుతుంది. దీనిలో ప్రజలే పాలకులు, ప్రజలే పాలితులు. ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా ప్రజలు పౌరులుగా ఎదుగుతారు.
1952లో జరిగిన తొలి లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో 17.32 కోట్లమంది ఓటర్లు పాల్గొన్నారు. 16వ లోక్‌సభ ఎన్నికల నాటికి వారి సంఖ్య 83 కోట్లకు చేరింది.

గణతంత్ర రాజ్యం:
భారతదేశం 1950, జనవరి 26న గణతంత్ర రాజ్యంగా అవతరించింది. దీని ప్రకారం సర్వోన్నతాధికారం ప్రజలకు, ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులకు ఉంటుంది. రాజ్యాధినేత వారసత్వంగా కాకుండా, నిర్ణీత పదవీ కాలానికి ప్రత్యక్ష లేదా పరోక్ష పద్ధతిలో ఎన్నికవుతారు.

రాజకీయ వ్యవస్థ లక్ష్యాలు:
ప్రజలందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించడానికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఆదర్శాలను రాజ్యాంగంలో పొందుపరిచారు. శ్రేయస్సుకు ప్రాధాన్యం ఇవ్వడం వీటి లక్ష్యం.
సామాజిక న్యాయాన్ని సాధించే అంశాలను-ప్రాథమిక హక్కుల్లోనూ, ఆర్థిక న్యాయాన్ని సాధించే అంశాలను -ఆదేశిక సూత్రాల్లోనూ, రాజకీయ న్యాయాన్ని సాధించే అంశాలను ఎన్నికల ప్రక్రియలోనూ పొందుపరిచారు.

చట్టం అమలు తేది:
1949 నవంబరు, 26న రాజ్యాంగాన్ని ఆమోదించటం జరిగింది. కొన్ని అంశాలు నవంబరు 26 నుంచే అమల్లోకి రాగా మిగతావి 1950, జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చాయి.

ప్రవేశికలోని ఆదర్శాలు:
స్వేచ్ఛ:
ప్రజాస్వామ్య మూల స్థంబాల్లో స్వేచ్ఛ కీలకమైంది. ప్రతి పౌరుడికి ఆలోచనలో, భావ ప్రకటనలో, విశ్వాసంలో,ఆరాధనలో స్వేచ్ఛ ఉండాలి. స్వేచ్ఛ పరిమితులు, నిర్బందాలు లేకుండా పరిపూర్ణ వ్యక్తి వికాసానికి అవసరమైన పరిస్థితులను కల్పించడం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19లో 6 రకాల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను పొందుపరిచారు